క్లుప్తంగా

పోషకాహారం తీసుకోవాలి



అన్నప్రాసన చేయిస్తున్న మందడి సైదిరెడ్డి

నల్లగొండ టూటౌన్ : గర్భిణులు, బాలింతలు పోషకాహారం విధిగా తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ పట్టణంలోని 17వ వార్డు ఆర్జాలబావి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు నిర్వహించిన అన్నప్రాసన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో 27వ వార్డు కౌన్సిలర్ వట్టిపల్లి శ్రీనివాస్, మేకల వెంకన్నయాదవ్ పాల్గొన్నారు.

కంటివెలుగును విజయవంతం చేయాలి

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణంలోని అన్ని వార్డుల్లో కంటి వెలుగు క్యాంపులు ఏర్పాటు చేయనున్నట్లు, మెప్మా సిబ్బంది సమన్వయంతో పనిచేసి కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ రమణాచారి అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మెప్మా సిబ్బంది, ఆర్పీలతో కంటి వెలుగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమావేశంలో టీఎంసీ శ్రీనివాస్, ఆర్పీలు జ్యోతి, అనిల్, నర్సింహ, రాజు తదితరులు పాల్గొన్నారు.

9న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

నల్లగొండ టూటౌన్ : నీలగిరి మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం ఈనెల 9వ తేదీన మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ రమణాచారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్న సమావేశానికి పాలకవర్గ సభ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

బీజేపీ పార్లమెంట్ నియోజకవర్గ ప్రభారిగా వీరెల్లి

నల్లగొండ టూటౌన్ : మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రభారిగా బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు వీరెల్లి చంద్రశేఖర్‌ను నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో వీరెల్లి చంద్రశేఖర్ మూడు పర్యాయాలు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా పని చేశారు.

హాకీ సెంటర్‌కు ప్రతిపాదనలు పంపించాలి

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో ఒలింపిక్ భవనం నిర్మాణం, మేకల అభినవ్ స్టేడియంలో ఖేలో ఇండియా హాకీ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాలని కోరుతూ ఉమ్మడి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రతినిధులు బొమ్మపాల గిరిబాబు, ఇమామ్ కరీం కోరారు. ఈమేరకు శనివారం కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.

నేషనల్ ఒలింపియాడ్‌లో ఓక్‌ట్రీ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న నరేందర్‌రెడ్డి

రామగిరి(నల్లగొండ) : నేషనల్ సైన్స్ ఒలంపియాడ్ ఫలితాల్లో ఓక్‌ట్రీ పాఠశాలకు చెందిన 9 మంది విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించినట్లు ఆ పాఠశాల చైర్మన్ గింజల నరేందర్‌రెడ్డి శనివారం తెలిపారు. పాఠశాలకు చెందిన అగస్త్యరెడ్డి 99 ర్యాంకు, సుమీక్ష 110, మానీష్, సాత్విక్‌రెడ్డి 147వ ర్యాంకు సాధించారని పేర్కొన్నారు. సాయి ప్రణవి 181, విమల్‌సాయి 208, శ్రీధ్రువన్ 211, ఆదీష్ రెడ్డి 220, నీతుప్రణతి 230, సిరిచందన 251 ర్యాంకు సాధించినట్లు తెలిపారు.

ఎస్‌పీఆర్ విద్యార్థుల ప్రతిభ

నకిరేకల్ : ఇటీవల నిర్వహించిన ఎస్‌ఓఎఫ్ నేషనల్ సైన్స్ ఒలింపియాడ్ పరీక్షలో నకిరేకల్‌లోని ఎస్‌పీఆర్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ఆ పాఠశాల కరస్పాండెంట్ కన్నయ్యగౌడ్ శనివారం తెలిపారు. పాఠశాలకు చెందిన వర్షిక (3వతరగతి), దీక్షిత (4వతరగతి), చరణ్‌సాయిరాం(5వ), రాకేష్(6వ), వినీత్ చంద్ర(7వ), జశ్వంత్(8వ), సాయినాథ్(9వ), లాస్య(10వతరగతి) విద్యార్థులు గోల్డ్ మెడల్, మరో 13 మంది ప్రశంసాపత్రాలు అందుకున్నట్లు పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలకు తిప్పర్తి విద్యార్థి ఎంపిక

రామగిరి(నల్లగొండ) : రాష్ట్ర స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్షకు తిప్పర్తి ఉన్నత పాఠశాలకు చెందిన జెరిపోతుల శివ ఎంపికయ్యాడు. శనివారం నల్లగొండ కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి జూనియర్ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి సాంఘిక శాస్త్ర పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచాడు. ఈమేరకు విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకటమ్మ, ఉపాధ్యాయులు సదానందం, దామోదర్‌రెడ్డి, భిక్షపతి, చక్రధర్, మంజులతారెడ్డి, హెమిమా, అంజలి దేవి, జ్యోతిర్మయి అభినందించారు.

మొక్కల పెంపకానికి సన్నద్ధం

- ముమ్మరంగా సాగుతున్న బ్యాగ్ ఫిల్లింగ్ పనులు
- ప్రతి నర్సరీలో 11 వేల మొక్కల పెంపకం
- మండలంలో 1,70,000 మొక్కలు నాటేలా ప్రణాళికలు సిద్ధం చేసిన అధికారులు

కేతేపల్లి : తొమ్మిదో విడత హరితహారానికి ప్రతి గ్రామ పంచాయతీలో అధికారులు నర్సరీలు ఏర్పాటు చేసి మొక్కల పెంపకానికి చర్యలు చేపడుతున్నారు. ఈమేరకు నర్సరీల్లో పాత మొక్కలను తొలగించి కొత్త మొక్కల పెంపకానికి అనువుగా మారుస్తున్నారు. కేతేపల్లి మండలంలోని 16 గ్రామ పంచాయతీల పరిధిలోని నర్సరీల్లో నిర్వహణ పనులను వేగవంతం చేశారు. మండల వ్యాప్తంగా దాదాపు 1,70,000 మొక్కల పెంపకానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు.

ప్రతి నర్సరీలో 11 వేల మొక్కల పెంపకం

ప్రతి నర్సరీలో 11 వేల మొక్కలు పెంచే విధంగా అధికారులు సిద్ధం చేస్తున్నారు. ప్రతి నర్సరీకి ఇప్పటికే విత్తనాలు వేసేందుకు వీలుగా ప్లాస్టిక్ బ్యాగులు సరఫరా చేశారు. ఈ బ్యాగుల్లో ఒండ్రు, నల్లమట్టి, ఎర్రమట్టి, పశువుల ఎరువు మిశ్రమంగా కలిపి ప్లాస్టిక్ బ్యాగుల్లో నింపుతున్నారు. అధికారులు ఆదేశాల మేరకు టేకు, పూల, పండ్ల మొక్కలు ఉసిరి, జామ, సీతాఫలం, వేప, వెదురు మొక్కలు విత్తనాలు వేసేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారు.



బ్యాగ్ ఫిల్లింగ్ పనులు చేస్తున్న కూలీలు

ఉపాధి పొందుతున్న కూలీలు

జాతీయ ఉపాధిహామీ పథకంలో భాగంగా హరితహారం మొక్కల పెంపకం చేపడుతున్నారు. దీంతో ఆయా గ్రామాల్లోని వ్యవసాయ పనులకు వెళ్లలేని పలువురు కూలీలు ఉపాధి పొందుతున్నారు. ప్రస్తుతం కొన్ని చోట్ల బ్యాగు ఫిల్లింగ్ పనులు కొనసాగుతుండగా, మరి కొన్నిచోట్ల విత్తనాలు వేసే పనులు కొనసాగుతున్నాయి. ప్రతి నర్సరీలో పది మంది వరకు కూలీలు పనులు చేస్తున్నారు. కూలీకి రోజు రూ.250 వరకు ఉపాధి పథకం ద్వారా డబ్బులు చెల్లిస్తున్నారు.

నిత్యం పర్యవేక్షిస్తున్నాం



మండల పరిధిలోని 16 పంచాయతీల్లో ఏర్పాటు చేసిన నర్సరీల్లో మొక్కల పెంపకానికి ఏర్పాట్లు ముమ్మరం చేశాం. ఈ నెలాఖరుకు విత్తనాలు వేసే పనులు పూర్తి చేస్తాం. ఈ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. అనుకున్న విధంగా లక్ష్యాన్ని సాధిస్తాం.

– రమేష్ దీన్‌దయాల్, ఎంపీడీఓ, కేతేపల్లి

సమస్యలను పరిష్కరించాలని వినతి



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్

మర్రిగూడ : ఇచ్చిన హామీ మేరకు మర్రిగూడ మండలంలోని దామెరభీమనపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి శనివారం హైదరాబాద్‌లో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. దామెర భీమనపల్లి– తానెదారుపల్లి వరకు, దామెరభీమనపల్లి నుంచి లింగోటం బీటీ రోడ్ల నిర్మాణం, దామెర భీమనపల్లి నుంచి మేటిచందాపురం వరకు కల్వర్టు, మెటల్ రోడ్డు నిర్మాణం, దామెరభీమనపల్లి నుంచి పిల్లిగుండ్ల వరకు రోడ్డు, గ్రామ నుంచి గంగమ్మ గుడి, దామెర గ్రామం వరకు బ్రిడ్జి, రోడ్డు నిర్మాణం , ఎస్సీ, బీసీ కమ్యూనిటీ హాల్‌ల నిర్మాణం చేపట్టాలని వినతిపత్రం పేర్కొన్నారు.

మట్టి తరలింపు తీర్మానం రద్దుచేయాలి

మునుగోడు : మండలంలోని కొంపల్లి గ్రామ చెరువు నుంచి ఇటుక బట్టీలకు మట్టి తరలించేందుకు గ్రామ పాలకవర్గం ఇచ్చిన తీర్మానం రద్దు చేయాలని శనివారం ఆ గ్రామప్రజలు రాస్తారోకో చేపట్టారు. మట్టిని తరలించడంతో వర్షపు నీరు చెరువులో నిల్వ ఉండడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈవిషయంపై తీర్మానం ఇవ్వకముందు గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా చేసినప్పటికీ పట్టించుకోకుండా తీర్మానం ఎలా ఇచ్చారని పంచాయతీ కార్యాదర్శిని నిలదీశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ మాదరగోని యాదయ్య, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు సురేందర్, వీరమల్ల సురేష్, రామలింగయ్య, సూర శంకర్, కుమార్, రమేష్, యాదయ్య, పెంటయ్య, శ్రీను ఉన్నారు.



రాస్తారోకో చేస్తున్న గ్రామస్తులు

తిరుగులేని శక్తిగా ఎదుగుతున్న బీజేపీ

- నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గ పాలక్ గరికపాటి మోహన్‌రావు

నల్లగొండ టూటౌన్ : రాష్ట్రంలో బీజేపీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గ పాలక్, మాజీ ఎంపీ గరికపాటి మోహన్‌రావు అన్నారు. శనివారం నల్లగొండ పట్టణంలోని ఏచూరి గార్డెన్‌లో పోలింగ్ బూత్ సభ్యులతో పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డా నిర్వహించిన వర్చువల్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. ఇలాంటి సమావేశాల ద్వారా బూత్ స్థాయిలో పార్టీని పటిష్టం చేయడంతో పాటు కార్యకర్తలకు గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ ఆర్. ప్రదీప్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, నల్లగొండ పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, వీరెల్ల చంద్రశేఖర్, నిమ్మల రాజశేఖర్‌రెడ్డి, కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, పోతెపాక సాంబయ్య, మొరిశెట్టి నాగేశ్వర్‌రావు, డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, షేక్ బాబా, దాయం భూపాల్‌రెడ్డి, బొజ్జ నాగరాజు, గుర్రం వెంకన్న, లింగస్వామి, గణేష్, కాశమ్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గరికపాటి మోహన్‌రావు

రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా పనిచేయాలి

చిట్యాల : రాష్ట్రంలో బీజేపీ అధికారమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ మైల నర్సింహ, నియోజకవర్గ ప్రభారి కూచుకుళ్ల యాదగిరిరెడ్డి కోరారు. శనివారం చిట్యాలలో ఆ పార్టీ నకిరేకల్ నియోజకవర్గంలోని గ్రామాల బూత్ కమిటీ సభ్యులతో పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నిర్వహించిన వర్చువల్ మీటింగ్ అనంతరం వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు శేపూరి రవీందర్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు ఐతగోని అనిత, జిల్లా కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, మండల వెంకన్న, పార్టీ నియోజకవర్గ కో కన్వీనర్ గర్దాసు సురేష్, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి పజ్జూరి వెంకట్‌రెడ్డి, కన్నెబోయిన మహాలింగం, పల్లె వెంకన్న, శ్రీనివాస్, పాపని వనజ వాసుదేవ్, ఆయా మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ సాధనకు ఉద్యమించాలి



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్‌సురేష్

కేతేపల్లి : ఎస్సీ వర్గీకరణ సాధనకు మాదిగలు మరో పోరాటానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ సురేష్‌మాదిగ పిలుపునిచ్చారు. శనివారం కేతేపల్లిలో నిర్వహించిన ఎమ్మార్పీస్ మండల మహాసభలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని 2014 ఎన్నికల్లో హామీ ఇచ్చిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేయకుండా మాదిగలను మోసం చేసిందన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధనలో భాగంగా జనవరి 11న బెంగుళూరులో నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభకు పార్టీలకతీతంగా మాదిగలు తరలిరావాలని కోరారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునీల్‌మాదిగ, ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు కందికంటి అంజయ్య, నాయకులు వంగూరి ప్రసాద్, ఇరిగి శ్రీశైలం, బొజ్జ వేణుగోపాల్, వంటల ఆనంద్, ఇటుకుల దేవేందర్, కొల్లు హరీష్, పందుల వెంకట్ పాల్గొన్నారు.

ఘనంగా పిల్లి రామరాజు జన్మదిన వేడుకలు

నల్లగొండ టూటౌన్ : బీఆర్‌ఎస్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు పిల్లి రామరాజు యాదవ్ జన్మదిన వేడుకల సందర్భంగా శనివారం ఆ పార్టీ నాయకులు మర్రిగూడ బైపాస్ నుంచి ర్యాలీ నిర్వహించారు. పెద్ద గడియారం సెంటర్ మీదుగా అక్కలాయిగూడెం లోని తన నివాసం వరకు ఈ ర్యాలీ సాగింది. అనంతరం రామరాజు యాదవ్ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈసందర్భంగా పలువురు యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో దుడుకు లక్ష్మీనారాయణ, బషీరుద్దీన్, పిల్లి కృష్ణంరాజు, పిల్లి శివ రామరాజు, పిల్లి కోటేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న పిల్లి రామరాజు యాదవ్

సంక్షిప్త సమాచారం

→ ఓపెన్ ఇంటర్ ప్రవేశాలకు గడువు పెంపు

నాంపల్లి : ఓపెన్ ఇంటర్ ప్రవేశాలకు ప్రభుత్వం ఈ నెల 9వ తేదీ నుంచి 13 వరకు గడువు పెంచిందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గంధం మోహన్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యాసకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 91603 89007 నంబరును సంప్రదించాలని పేర్కొన్నారు.

→ నేడు ఉచిత వైద్యశిబిరం

నకిరేకల్ : నకిరేకల్‌లోని డాక్టర్స్ కాలనీలో శాస్త్ర స్కూల్‌కు ఎదురుగా ఉన్న రివైవ్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో ఆదివారం యూరాలజీ(కిడ్నీ) ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్లు చేతరాజు రవికిరణ్, వెంకటరమణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీపీ, షుగర్, క్రియాటిన్, యూరాలజిస్ట్, పరీక్షలు చేయనున్నట్లు పేర్కొన్నారు.

→ అక్కెనపల్లి పీహెచ్‌సీ డాక్టర్‌గా శ్రీనివాస్

నార్కట్‌పల్లి : మండలంలోని అక్కెనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడిగా బండ్ల శ్రీనివాస్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో మునుగోడు సీహెచ్‌సీలో డాక్టర్ విధులు నిర్వహించి, బదిలీపై అక్కెనపల్లి పీహెచ్‌సీకి వచ్చారు.

→ నర్సరీ పనులు వేగవంతం చేయాలి

కట్టంగూర్ : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో నర్సరీ పనులు వేగవంతం చేయాలని ఎంపీడీఓ పోరెళ్ల సునీత అన్నారు. శనివారం ఈదులూరు గ్రామంలో జరుగుతున్న నర్సరీ పనులు, పల్లె ప్రకృతి వనాన్ని ఆమె పరిశీలించి మాట్లాడారు. బ్యాగుల ఫిల్లింగ్, గింజలు నాటే ప్రక్రియ పనులు త్వరతగతిన పూర్తిచేయాలన్నారు. ఆమె వెంట సర్పంచ్ ఐతగోని నారాయణగౌడ్, ఏపీఓ రాంమోహన్, పంచాయతీ కార్యదర్శి, ఎఫ్ఏ ఉన్నారు.

→ కొవ్వొత్తుల ప్రదర్శన

కేతేపల్లి : కేతేపల్లిలోని జపమాల మాత చర్చిలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న ముగ్గురు రాజుల పండుగ మహోత్సవాలు ముగిశాయి. ఈమేరకు శనివారం కొవ్వొత్తుల ప్రదర్శించారు. నిర్వహించారు. మేరీమాత, బాలయేసు విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు. చర్చి విచారణ గురువు మాదాను ఫ్రాంచీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలో చర్చి కమిటీ ప్రతినిధులు మాదాను బాలస్వామి, పసల ఆరోగ్యయ్య, విజయ్‌కుమార్, ఆర్లగడ్డ అమర్, ధనరాజ్, పొలిశెట్టి జోజప్ప, శౌరి, జోసఫ్ జయరాజు, కాట విజయ్‌రాజ్, గుద్దింటి రాయప్ప పాల్గొన్నారు.

విద్యుత్ ఏఈ మాకొద్దు

- నల్లగొండ మండల సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధుల నిరసన
- ప్రమాదకర విద్యుత్ పోళ్లు తొలగించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం

నల్లగొండ రూరల్ : గ్రామాలతోపాటు, వ్యవసాయ భూముల్లో కరెంట్ స్తంభాలు వంగి ప్రమాదకరంగా మారాయని, చేతికి తగిలే విధంగా ఉన్న కరెంట్ తీగలను సరిచేయాలని విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ప్రజాప్రతినిధులు ఆరోపించారు. విద్యుత్ సమస్యలను పెడచెవిన పెడుతున్న ఏఈ శ్రీనివాసరావు మాకొద్దని నిరసన వ్యక్తం చేశారు. శనివారం నల్లగొండ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సుమన్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామాల్లో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగల అంశాన్ని సభలో ప్రస్తావించారు. డ్యామేజ్ అయిన విద్యుత్ పోళ్లు, లూజ్ లైన్‌లను సరిచేయాలని చెప్పినప్పటికీ అధికారులు పెడచెవిన పెడుతున్నారని మండిపడ్డారు. డ్యామేజ్ పోళ్లను సత్వరమే సరిచేస్తామని ఏఈ చెప్పడంతో సభ్యులు శాంతించారు. రసూల్‌పురంలో చౌటచెరువు కట్ట తెగి ఏడాది గడిచినా నేటికీ నీటి పారుదల శాఖ అధికారులు మరమ్మతులు చేయించడం లేదని ఆరోపిస్తూ సర్పంచ్ గుండెబోయిన వెంకన్న యాదవ్ సభలో నేలపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పెండింగ్ కూలి డబ్బులు, రైతు బీమా, గొర్రెల యూనిట్‌లను అందించాలని పలువురు సభ్యులు కోరారు. సమావేశంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, డీటీ కవిత, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, ఉప్పునూతల వెంకన్న యాదవ్, సరిత, శ్రీలత, సైదులు గౌడ్, యాదమ్మ, వెంకట్‌రెడ్డి, నాగయ్య, పుష్ప పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ సుమన్

మెరుగైన వైద్యసేవలు అందించాలి

- నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ టౌన్ : ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని రకాల సౌకర్యాలు, ఆధునిక పరికరాలు అందుబాటులో ఉన్నందున రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించడానికి వైద్యులు కృషి చేయాలని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సూచించారు. శనివారం ఆయన స్థానిక జీజీహెచ్‌ను సందర్శించారు. ఆస్పత్రిలోని పలు వార్డులు, మాతాశిశు ఆరోగ్య కేంద్రం, డైట్ కేంద్రాన్ని పరిశీలించి, రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. ప్రభుత్వ ఆస్పత్రుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగేలా చూడాలన్నారు. త్వరలో ఆస్పత్రిని 700 పడకల స్థాయికి పెంచేందుకు కృషి చేస్తామన్నారు. ఆస్పత్రిలో మరిన్ని వసతులు కల్పించడానికి, పరికరాల కోసం తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. శానిటేషన్‌ను మరింత మెరుగుపర్చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆస్పత్రిలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగించవద్దని సూచించారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లచ్చును ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కనగల్ ఎంపీపీ కరీంపాషా, వంగాల సహదేవరెడ్డి లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆస్పత్రిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణంలోని శివాజీనగర్‌కు చెందిన సముద్రాల ధనలక్ష్మికి మంజూరైన రూ.లక్ష సీఎంఆర్ఎఫ్ చెక్కును శనివారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆమె కుటుంబసభ్యులకు అందజేశారు. ఆయన వెంట కౌన్సిలర్ బోయినపల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నకిరేకల్ : డీటీఎఫ్ రూపొందించిన నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను నకిరేకల్‌లోని ఆ సంఘం జోనల్ శాఖ కార్యాలయంలో శనివారం మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీసీ ఫైనాన్స్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేషం, జిల్లా మాజీ అధ్యక్షుడు విద్యాసాగర్‌రెడ్డి, నకిరేకల్ మండల అధ్యక్ష, కార్యదర్శులు యాకుబ్‌అలీ, పోతుల భూపాల్ పాల్గొన్నారు.

బాల్య స్నేహితుడికి ఆర్థిక చేయూత



ఆర్థికసాయం అందజేస్తున్న బాల్యమిత్రులు

నల్లగొండ టౌన్ : పట్టణానికి చెందిన సింగిరికొండ రాంబాబు, అతడి భార్య అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు. వారి కుటుంబం గడవలేని స్థితిలో ఉండడంతో విషయం తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులైన (1984 –85) బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు తమ వంతుగా రూ.4.30లక్షలను రాంబాబు పిల్లల పేరు మీద ఫిక్స్‌డ్ చేశారు. ఈమేరకు శనివారం వారికి డిపాజిట్ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పంతులు శ్రీనివాస్, నాంపల్లి శ్రీనివాస్, కరుణాకర్, వంశీ, వెంకట్‌రెడ్డి, శాంతాకుమర్, విజయ్‌కుమార్, సుధారాణి, జలేందర్, రాంరెడ్డి, భిక్షంరెడ్డి, మురళీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

పేదలకు అండగా ఉంటా

నల్లగొండ రూరల్ : పేదలకు తనవంతు సాయం అందిస్తానని తిప్పర్తి మాజీ జెడ్పీటీసీ, కాంగ్రెస్ నాయకుడు, చంద్రం ఫౌండేషన్ చైర్మన్ తండు సైదులుగౌడ్ అన్నారు. నెల క్రితం బైక్‌పై నుంచి పడి ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన నల్లగొండ మండలంలోని గుట్టకింద అన్నారం గ్రామానికి చెందిన సీపీఎం మహిళా సంఘం నాయకురాలు కొండ అనురాధను శనివారం ఆయన పరామర్శించారు. తలకు ఆపరేషన్ చేయాల్సి ఉన్నందున ఖర్చుల నిమిత్తం రూ.50వేలు అందజేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నాంపల్లి : మండల కేంద్రానికి చెందిన కామిశెట్టి వెంకటయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆయన బాల్యస్నేహితులు శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.40వేల ఆర్థిక సాయం అందజేశారు. వారిలో దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డి, కర్నె యాదయ్య, పిల్లలమర్రి కిరణ్‌కుమార్, కామిశెట్టి వెంకటేశ్వర్లు, గాదేపాక సైదులు, కాల నీవాసులు పాండు, వెంకటయ్య, నాగరాజు, గిరి, రాజు తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

చిట్యాల : పట్టణంలోని ముత్యాలమ్మగూడేనికి చెందిన ముత్యాలమ్మ యూత్ సభ్యుడు బొడ్డుపల్లి నర్సింహ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈమేరకు యూత్ సభ్యులు సేకరించిన రూ.29వేల ఆర్థికసాయాన్ని శనివారం బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు.

ప్రతి గ్రామాన్ని అద్దంలా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

మునుగోడు : నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం చేపట్టి అద్దంలా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మునుగోడు మండలంలోని గూడపూర్, బీరేల్లిగూడెం, పులిపలుపుల, జమస్థాన్‌పల్లి, గుండ్లోరిగూడెం తదితర గ్రామాల్లో ఎస్‌డీఎఫ్, ఉపాధిహామీ నిధులతో చేపట్టిన సీసీరోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. తాను ఉప ఎన్నికల్లో గెలిచి కేవలం రెండు నెలల ఒక రోజులో మండలానికి దాదాపు రూ.20 కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు. గతంలో పనిచేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆయన తన కాంట్రాక్టు పనులు తప్ప, ప్రజా సమస్యలు, గ్రామాల అభివృద్ధి ఏ రోజు పట్టించుకోలేదని ఆరోపించారు. కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి, పంచాయతీరాజ్ డీఈ రఘుపతి, ఎంపీడీఓ జానయ్య, సర్పంచ్‌లు కంచి జ్యోతి, పందుల మారయ్య, పంతంగి పద్మస్వామి, యాదయ్య, ఎంపీటీసీలు వంటిపాక వెంకటమ్మ, పోలగోని విజయలక్ష్మిసైదులు, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండా పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పులిపలుపులలో సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

అభివృద్ధిలో రోల్‌మోడల్‌గా నిలిచిన తెలంగాణ

- ఎమ్మెల్యే గాదరి కిశోర్



జాలోనిగూడెంలో సీసీరోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్

శాలిగౌరారం : అభివృద్ధి, ప్రజాసంక్షేమంలో దేశంలోనే తెలంగాణ రోల్‌మోడల్‌గా నిలిచిందని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ అన్నారు. శనివారం శాలిగౌరారం మండలంలోని రామగిరి, జాలోనిగూడెం గ్రామాల్లో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీరోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదర్శవంతమైన సంక్షేమ పథకాలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గంట లక్ష్మమ్మ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తేజస్వీ, వైస్ ఎంపీపీ కందుల అనిత, సింగిల్‌విండో చైర్మన్ తాళ్లూరి మురళి, రామగిరి, జాలోనిగూడెం గ్రామాల సర్పంచ్‌లు బండారు శంకర్, షేక్ ఖాసీం బీ, ఎంపీటీసీ పాక రాములు, తహసీల్దార్ శ్రీనివాస రెడ్డి, ఎంపీడీఓ లక్ష్మయ్య, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న, నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని తిరుమలరాయునిగూడేనికి చెందిన 50 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గాదరి కిశోర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

మినీస్టేడియంలో క్రీడా పోటీల ఏర్పాట్ల పరిశీలన

నకిరేకల్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నకిరేకల్‌లోని మినీస్టేడియంలో ఈనెల 9 నుంచి 11వ తేదీ వరకు చిరుమర్తి చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించనున్నారు. ఈమేరకు శనివారం సాయంత్రం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఏర్పాట్లను పరిశీలించారు. ఈ పోటీలను మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. 11న బహుమతుల ప్రదాన కార్యక్రమానికి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, పీఈటీలు నాయిని మధు, చింతకాయల పుల్లయ్య తదితరులు ఉన్నారు.



క్రీడాస్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

అనూష మృతికి ఎమ్మెల్యే సంతాపం

నకిరేకల్‌లోని 18వవార్డు పరిధిలో నివాసం ఉంటున్న ధరావత్ అనూష శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందింది. ఆమె మృతదేహాన్ని శనివారం స్వగృహానికి తీసుకురాగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి రూ.20వేల ఆర్థికసాయం చేశారు. అదేవిధంగా టీపీసీసీ నేత దైద రవీందర్ అనూష మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.

సహకార బ్యాంకు ఎండీని కలిసిన ప్యాక్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు



మురళీధర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ప్యాక్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు మురళి

శాలిగౌరారం : రాష్ట్ర సహకార బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ నేతి మురళీధర్‌ను శాలిగౌరారం మండలం మాధారంకలాన్ గ్రామానికి చెందిన ఉమ్మడి జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (ప్యాక్స్) ఫోరం చైర్మన్ తాళ్లూరి మురళి శనివారం హైదరాబాద్‌లోని ఎపెక్స్‌బ్యాంకు ప్రధాన కార్యాలయంలో కలిశారు. ప్యాక్స్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపట్ల హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట నాగరాజు, నిమ్మల ఆంజనేయులు ఉన్నారు.

స్థానిక సంస్థల సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తాం

- సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నల్లగొండ రూరల్ : స్థానిక సంస్థల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ మండలం రసూల్‌పురం గ్రామంలోని అనిశెట్టి దుప్పలపల్లి నుంచి రసూల్‌పురం వరకు బీటీరోడ్డు నిర్మించాలని సంతకాల సేకరణ చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌లో రైతుకు మద్దతు ధర చట్టం చేయాలని, రైతు వ్యతిరేక విద్యుత్ సంస్కరణ బిల్లు ఉపసంహరించుకోవాలన్నారు. ఈనెల 26న జిల్లా కేంద్రంలో రైతులచే ట్రాక్టర్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ హుషం, సీపీఎం మండల కార్యదర్శి సైదులు, కృష్ణారెడ్డి, అంజయ్య, వెంకన్న తదితరులు ఉన్నారు.